ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 151 మంగళవారం 3-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# ప్రగతే మా పథం

- రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం
- 2047కి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- న్యూయార్క్, టోక్యోతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- 9 మంది ప్రముఖులకు నగదు పురస్కారాలు
- రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, ఖర్గే, రాహుల్

**హైదరాబాద్, జూన్ 2 :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పారదర్శక పరిపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. 2047 నాటికి తెలంగా ణను నంబర్‌వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి.. సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్ర్ మానికి జపాన్‌లోని కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ.. అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల నుద్దేశించి సీఎం మాట్లాడుతూ.. తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు. "2047 నాటికి తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం. ఆ దిశగానే 'తెలంగాణ రైజింగ్-2047' భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. వాటిని నెరవేర్చే ప్రయత్నాలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకెళుతున్నాం" అని సీఎం రేవంత్ అన్నారు. సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను, ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి పలు చర్యలు చేపట్టినట్లు సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవ పథకం, ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణాళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను వివరించారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకోసం 27 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. యువత మన భవిష్యత్తు అని, అందుకే తమ ప్రభుత్వం 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలు అందించిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తున్నామని, సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

## వైమానిక రంగంలో అద్భుత అవకాశాలు

### విదేశీ సంస్థలు పెట్టుబడులతో రావాలి
### విమానాల తయారీ కేంద్రంగా భారత్
### ఐఏటీఏ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత వైమానిక రంగం పెట్టుబడులకు అద్భుత అవకాశాల గని అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) వార్షిక సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి భారత విమానాల నిర్వహణ, మరమ్మతులు, కార్యకలాపాల (ఎంఆర్‌ఓ) రంగం 400 కోట్ల డాలర్ల స్థాయికి చేరనుందన్నారు. భారత్‌ను విమానాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని భారత్‌ను ఒక మార్కెట్‌గా కాకుండా.. వాల్యూ చెయిన్ లీడర్‌గా చూడాలని కోరారు. దేశీయ విమానయా పరంగా చూస్తే ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగిన విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు విమానయానాన్ని దగ్గర చేసేందుకు తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉడాన్ పథకం భారత విమానయాన చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు. కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్నా ఈ సంవత్సరం అంతర్జాతీయ విమానయాన సంస్థలు 97,900 కోట్ల డాలర్ల (సుమారు రూ.83.59 లక్షల కోట్లు) ఆదాయంపై 3,600 కోట్ల డాలర్ల (సుమారు రూ.3.07 లక్షల కోట్లు) లాభాలు ఆర్జించే అవకాశం ఉందని ఐఏటీఏ అంచనా. గత ఏడాదితో పోలిస్తే ఇది 360 కోట్ల డాలర్లు ఎక్కువని ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ ప్రకటించారు. ప్రస్తుతం విమానయాన రంగం ప్రపంచ జీడీపీలో 3.9 శాతం వాటా కలిగి ఉందన్నారు. భారత విమానయాన రంగం జీడీపీకి 560 కోట్ల డాలర్లు (సుమారు రూ.47,818 కోట్లు) సమకూరుస్తూ నేరుగా 3,69.700 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోందన్నారు. ఖర్చులు, పన్నుల భారం పెరుగుతున్నా పదేళ్ల క్రితంతో పోలిస్తే విమానయాన సంస్థల వాస్తవ ఖర్చులు 40 శాతం వరకు తగ్గాయని ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ అన్నారు. పరోక్షంగా విమానయాన రంగంతో ముడిపడి ఉన్న పర్యాటక రంగాన్ని కూడా కలుపుకుంటే భారత విమానయాన రంగం 77 లక్షల మందికి ఉపాధి, జీడీపీకి 1.5 శాతం సమకూరుస్తోందన్నారు.

## తెలంగాణలో ఎకో టౌన్ నమూనా

### కిటాక్యుషు మేయర్‌తో భేటీలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 2:** జపాన్‌లోని కిటాక్యుషు నగరం తరహాలో హైదరాబాద్‌లో ఎకో టౌన్ నమూనాను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసమే అనేక జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. సోమవారం కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతిని?ధి బృందంతో ఐటీసీ కాకతీయ హోటల్‌లో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, కిటాక్యుషా మధ్య పరస్పర సహకార ఒప్పందాలు జరిగాయి. అనంతరం కిటాక్యుషు నగర మేయర్‌తో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

# తెలంగాణ ఇజ్జత్ తీస్తున్నారు

## నాయకుల లక్షలకోట్ల వెనుక "అమరుల రక్తపు కూడు"

"కెసిఆర్ 10 ఏళ్ల పాలన. కాలేశ్వరం ప్రాజెక్టు పేరున దోపిడీ, రైతుబంధు మాటున జరిగిన ఆర్థిక అరాచకం. పదేళ్ల పాలన మొత్తం కుటుంబం చుట్టూనే తిప్పుతూ.. ఉద్యమకారుల, అమరుల ఆకాంక్షలకు విరుద్ధంగా జరిగిన పాలన, విపరీతమైన సంపద పోగు చేసుకోవడం వలన ఎవడు చేసుకున్న పాపం వాడే అనుభవిస్తాడు అన్నట్లు, కెసిఆర్ కు బైపోలార్ మూడ్ డిజార్డర్ కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పాలన గాడి తప్పింది, ఆ కుటుంబం లో జరిగే అల్లర్ల వెనుక ఆస్తుల తగాదా, ఆధిపత్యం, అధికారం కోసమే అని జర్నలిస్టుల అభిప్రాయం గా తెలుస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ విఠల్ అభిప్రయాలను అనుసరించి,


ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న కల్వకుంట్ల కుటుంబము, తెలంగాణ ఉద్యమము,త్యాగాలు గతము,వర్తమానము వాస్తవాలు,తెలుసుకునే ప్రయత్నంగా కధనం..

8 లో..

తెలంగాణ మాకు మహా మంత్రం ప్రముఖ రచయిత్రి మహా శ్వేతా దేవి



- తెలంగాణ అస్మిత వ్యక్తిత్వానికి తగిన నాయకత్వాన్ని ఎంచుకోలేదు : టంకశాల అశోక్
- కెసిఆర్ కు బైపోలార్ మూడ్ డిజార్డర్
- పదేళ్ల ఆయన పాలన అంతా హిట్లర్ పాలనగానే కొనసాగింది.
- ప్రభువు ముందు నిశ్శబ్దనటనతో కూడిన హుజూర్ అన్నారు,ఎమ్మెల్యే లు మంత్రులు
- ఇండియా చరిత్ర లో లేనంత అడ్డగోలు లూటీ చేసి వేలకోట్లు పొగసుకున్నారు...





# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే



సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ గారు చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

# లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఉచిత ప్రవేశ అవకాశం

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి ఈనెల 15తో ముగియనున్న దరఖాస్తులు అవకాశం

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**
భద్రాచలంపట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఎస్సీ షెడ్యూల్ కులాల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద ఉచిత ప్రవేశానికి ఈ నెల 15 తారీకు వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం విద్య శాఖ అధికారులు కల్పించారు. 20 25 /20 26 విద్యా సంవత్సరం గాను హాస్టల్ వసతితో 69సీట్లు నాన్ రెసిడెన్షియల్ డే/ కాలర్ కేవలం భద్రాచలం మండలం చెందిన విద్యార్థులకు మాత్రమే 22 సీట్లు ఉండగా ఈనెల 15 తారీకు సాయంత్రం ఐదు గంటలలో వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఆసక్తి గల విద్యార్థులు మీసేవ నుండి జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రంతో పాటు కుల నివాస ఆదాయ నకలు పత్రాలు తల్లితండ్రులతోపాటు విద్యార్థి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ అందజేసి ఉంటుంది అదేవిధంగా ఒకటవ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు యూకేజీ పూర్తి అయిన ప్రోగ్రెస్ కార్డు బోనఫైడ్ సర్టిఫికెట్లను కూడా అందించాల్సి ఉంటుంది. జూన్ ఒకటో తారీకు నాటికి ఐదు సంవత్సరాల్లో వయసు కలిగి ఉండాల్సి ఉంది అదేవిధంగా ఐదో తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు నాలుగో తరగతి ప్రోగ్రెస్




కార్డుతో పాటు బోనఫైడ్ సర్టిఫికెట్ రెండు కలర్ పాస్ ఫోటోలు జత చేసి ఈ నెల 15 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు మెడికల్ కాలనీలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో గాని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో గాని అందించాల్సి ఉంది. నాణ్యమైన విద్యను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఉచితంగా విద్యను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని షెడ్యూల్ కులాలకు చెందిన ఎస్సీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చు

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజఅభివృద్ధి సాధ్యమవుతుందని



అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ అధికారులు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఆశయాల లక్ష్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**
ఇల్లందు నియోజకవర్గఇల్లందు కోర్టు ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ను స్మరించుకుంటూ నివాళులు అర్పించినారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జరుపుకోవడం గర్వంగా ఉందని , అదేవిధంగా ఎంతో పోరాటం చేసి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం లో న్యాయవాదుల పాత్ర కూడా ఉంది అన్నారు.నీరు ,నిధులు , నియామకాలు అందరికీ సక్రమంగా అందాలని , విద్యార్థులకు జాబ్ నోటిఫికేషన్లు మరియు విద్య ,వైద్య సదుపాయాలు కార్పొరేట్ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మెరుగైన సదుపాయాలు అందించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ముమ్మందు అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధి సాధించాలని బంగారు తెలంగాణ



నిర్మించుకోవడమే లక్ష్యంగా అందరూ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ .ఇందిరా, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట జూన్ 2 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండలంలోని మన్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి హాజరై జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు గీస మల్లయ్యా, కార్యదర్శి జంగిటీ కిష్టయ్య, మాజీ సర్పంచ్ పొన్నం యాదగిరి, చొక్కం నర్సింహులు, సినియర్ నాయకులు బుచ్చిరెడ్డి, పొన్నం కనకయ్యా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం కరుణాకర్, బచ్చలి అంజయ్యా, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, పాక వెంకటేష్, భూషణబోయిన మల్లేశం,చొక్కం ప్రభాకర్, చొక్కం రవి, యూత్ నాయకులు పాక నవీన్ పాల్గొన్నారు..

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన వొడెబోయిన శ్రీనివాస్



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు తమ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. తదంతరం తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్టం అన్నారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి మైసా రోహిత్ కుమార్, ఎమ్మార్వో ఆఫిస్ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మల చేతుల మీదుగా
# లాల్ సింగ్ నాయక్‌కు సత్కారం

**తొలిసమయం, భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 2 :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రగతి మైదానంలో జరిగే వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ను ఇల్లందు గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లాల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన మంత్రి తుమ్మల శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి ధర్మారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, అవినాష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్య కిరణ్ నాయక్, ఖమ్మంపాటి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అంజనేయ స్వామికి ప్రత్యేక
# మొక్కులు చెల్లించిన మాజీ వైస్ ఎంపీపీ దంపతులు

## విగ్రహాల దాత మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి



**బచ్చన్నపేట జూన్ 2 తొలి సమయం న్యూస్**జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం సదాశివపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా యజ్ఞ హెూమాలతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుండగా ఆ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. మండలంలో ఉన్న ప్రజలను ఎల్లప్పుడు అంజనేయ స్వామి కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి విగ్రహాలను దాతగా అందించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తొలి సమయం దంతాలపల్లి జూన్ 2**
దంతాలపల్లి మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన అన్నాడు. ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా 60 ఏళ్ల ఆశ నెరవేరిన రోజు ఈరోజు నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు అని మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు అన్నారు. అనంతరం మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి.. బారాస పార్టీ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్ మరియు బారాస పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ అంకం సోమేశ్వర్. బారాస పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల.రామకృష్ణ.. వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు, రొయ్యల సురేష్ మద్దుల సుధాకర్ రెడ్డి గుండ గాని యాకయ్య మాజీ సర్పంచులు మాలోత్ వినోదా శీను ధర్మారపు నాగయ్య మాజీ ఎంపీటీసీలు దుబ్బాకల వెంకన్న బారాస పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య మాజీ వార్డు సభ్యులు గంధసిరి వెంకన్న బారాస పార్టీ ముఖ్య నాయకులు మంగి రామ్మూర్తి రాచకొండ రామ్మూర్తి చిరగాని సుధాకర్ చామకూరు వెంకన్న బాధ నరసయ్య గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు యాకూబ్ శేఖర్ .కృష్ణ ధర్మారపు హరీష్ పిటి వెంకన్న వెంకన్న నరసయ్య ఉప్పలయ్య శ్రీనివాస్ రాములు తదితరులు గలరు.

# నా తెలంగాణ - కోటి రతనాల వీణ

**పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ..**

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం..**



**తొలి సమయం పాలకుర్తి జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..ఇందుకు ముందు రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది..ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు. ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం. ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు.ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం. ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పాలకుర్తిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొలి సమయం పాలకుర్తి జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనది ఎంతో మంది ఉద్యమకారుల త్యాగఫలితంగా. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అనేది ప్రతి ఒక్కరికి గర్వకారణం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని రంగాల్లో అమూల్యమైన పురోగతి జరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు మా పాలకుర్తి నియోజకవర్గం సిద్ధంగా ఉంది, అని అన్నారు..పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం. యువత కోసం ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పథకాలు, రైతుల కోసం అధునాతన వ్యవసాయ



విధానాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర గీతం ఆలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు, వయో వృద్ధుల అభినందనలతో కార్యక్రమం వైభవంగా కొనసాగింది

# అమరవీరుల త్యాగాల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డీ**



**తొలి సమయం రాయపర్తి జూన్ 2**

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..అమరవీరుల త్యాగఫలం నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని,అమరవీరులకు నివాళు లర్పించి,జాతీయ జెండా ఆవిష్కరించి,రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిఈ వేడుకలో పాల్గొన్న నాయకులందరూ రాష్ట్ర సహకారం కోసం ప్రాణాలను అర్పించిన అమరులందరికీ నివాళులర్పించారు, వారు రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి అన్నారు,ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తై పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోందన్నారు,రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను విస్మరించిందని,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు,నాడు ఏఐసీసీ నేత సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర కలనూ సహకారం చేస్తే పార్టీ కీ నష్టం కలుగుతుందని తెలిసిన ప్రజలందరీ ఆకాంక్షకు తొలి ప్రాధాన్యతనీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళలనూ సహకారం చేసిందని తెలిపారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శమని,రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, అమరవీరుల ఆశయాలనూ సాధిస్తామని తెలిపారు.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి వెంట ఈ కార్యక్రమంలో.. తెలంగాణ ఉద్యమకారులు,బ్లాక్ అధ్యక్షుడు,మండల అధ్యక్షుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ - బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి**

**బచ్చన్నపేట జూన్ 2 తొలి సమయం న్యూస్**



నిరుపేద ప్రజల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను వారికి అందజేశారు. పత్రాలు అందుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి నేరుగా అందుతాయని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదని, ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జున్, మాసాపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్,**

**అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 2:**

కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి.ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు.అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**ఉద్యమ రథసారథి కేసీఆర్ బాటలో పయనిద్దాం**

**కొత్తగూడెం వ్యాప్తంగా జరిగిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న సీతక్క**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్తగూడెం వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవతరణ వేడుకకు ప్రత్యేక ఆహ్వానం మేరకు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామవరం కేంద్రంలో జాతీయ పతాకం, బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో కాపు కృష్ణ టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ, కూసాన వీరభద్రం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, తుమ్మ శ్రీనివాస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, జాఫర్ హుస్సేన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్, అశోక్ బ్రాంచ్ సెక్రటరీ, శివకుమార్ బ్రాంచ్ సెక్రటరీ, అశోక్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, పిట్ సెక్రటరీ కుమార్, స్వామి, యూసుఫ్, తొగర రాజశేఖర్ , సూరిబాబు, అన్వర్ కాజా, కాజా భక్ష, మధుసూదన్ రావు,పూర్ణచంద్రరావు, సురేష్ అశోక్, బషీర్, రామ్ కుమార్, సురేందర్, దేవదానం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

**రాష్ట్ర అవతారణ సందర్భంగా క్యాంపు కార్యాలయం,పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నాయిని**



**తొలి సమయం వరంగల్ జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులతో కలిసి జాతియ జెండా ఎగురవేశారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో నగర అభివృద్ధి ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని నగర్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,కమీషనర్ అశ్విని తానాజీ వాకాడేతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,%ఖఖణూ% చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి హనుమకొండ,వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు.

# చర్మకారులకు అంబేద్కర్ అభయహస్తం 12 లక్షలు ఇవ్వాలి

**చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఘనంగా చర్మకారుల ఆవిర్భావ దినోత్సవం**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**

కొత్తగూడెం దళితబంధు పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఇస్తామన్న 12 లక్షల రూపాయలను డప్పు కళాకారులకు, చర్మకారులకు మంజూరు చేయాలని కోరారు. చర్మకారుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అతిధులుగా హాజరైన చెప్పుల దుకాణాల నిర్వాహకులు, మేనేజర్ లు మాట్లాడుతు చర్మకారులకు అండగా ఉంటామన్నారు. దళిత సంఘ నాయకులు మాట్లాడుతు గడిచిన కొన్నేళ్ళుగా దళితులు సంక్షేమానికి, స్వయం ఉపాధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు స్థానంలో అమలు చేస్తామన్న అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలను చర్మకారులకు అందిస్తే దళితుల్లో నిరుద్యోగులైన యువతకు కాస్తా స్వయం ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రుణాలు మంజూరు చేసి డప్పుకళాకారులకు, చర్మకారులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అతిధులుగా వచ్చిన వారికి మెమెంటో లను అందిచారు. ఈ కార్యక్రమంలో పెద్దపూడి రాము, పిట్టల సతీష్, పెద్దపుడి నాగేంద్రబాబు, చదలవాడ సూర్య ప్రకాష్, ఇనపనూరు బాబు, ఆముదాల దుర్గాప్రసాద్, జైదా వెంకటేశ్వర్లు, చుట్టుగుల నాగరాజ్, అంబాల శ్రీనివాస్, చుట్టుగుల రాంబాబు, గడ్డపార్ల శ్రీను, పెద్దపులి చంటి, దాసరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు

**కృతజ్ఞత అభినందన సభకు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**




**తొలి సమయం వరంగల్ జూన్ 2**

కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మనుషులు అంతరిక్షంలోకి వెళుతున్నారు, చంద్ర మండలంలోకి వెళుతున్నారు కానీ ఒక మనిషి చనిపోతే పూడ్చిపెట్టడానికి 6 అడులగు స్థలం దొరకని పరిస్థితిలో ఉన్నామంటూ ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని క్రైస్తవుల కోసం మూడెకరాల గ్రేవ్ యార్డ్ స్థలం కేటాయించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి భారతదేశాన్ని సైతాన్ లా పట్టి పీడిస్తుందని ఎంపీ డా. కడియం కావ్య విమర్శించారు. మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచానికి తెలియకుండా బిజెపి కప్పిపెడుతుందని అన్నారు. క్రైస్తవులను ఏ విధంగానైనా సరే అణిచివేయాలని చూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. క్రైస్తవులంతా ఏకతాటిపైకి వచ్చి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో గెలిపించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. గ్రేవ్ యార్డ్ కొరకు శ్రమించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. గ్రేవ్ యార్డ్ లో సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్, ఇతర అవసరాలకు తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు కేటాయిస్తానని ఎంపీ తెలియజేసారు. క్రైస్తవులకు అండగా తానున్నానని, అన్నివేళలా క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధుల ు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి నూతన ఎస్ఐగా బైరు గోపి



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**

కారేపల్లి నూతన ఎస్సైగా బైరు గోపి బాధ్యతలు స్వీకరించారు, ఇదివరకు ఎస్ఐగా విధులు నిర్వర్తించిన రాజారాం ఖమ్మం కు బదిలీ అయ్యారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గోపి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**(6) గ్యారంటీలు అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు - రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుంది**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 2:**

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందన్నారు, ఆయన మరిపెడ మండల కేంద్రంలో జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు పంపిణీ, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం, నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు,పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం 5 లక్షల మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను నిర్మించడం జరుగుతుంది అని అన్నారు, గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం మన ప్రభుత్వం నూతన రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది అని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన వేగమైన భూ సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగింది అని రేపటి నుండి జూన్ 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుంది అన్నారు, యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువత సన్మార్గంలో నడవడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందని,ఉద్యోగార్థులను 20వేల సంస్థలను 10 లక్షల వృత్తి నైపుణ్య కోర్సులను నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఇందిరా సౌర గిరిజన వికాసం, సన్న బియ్యం, రైతు బీమా, రైతు పంట రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, చెంచుల కు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు మంజూరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అన్నారు, అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు, ఇందిరమ్మ మోడల్ ఇల్లును సందర్శించారు,మరిపెడ మున్సిపల్, రూరల్ పరిధిలోని అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు,రాష్ట్రవ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లా పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో వచ్చినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు,స్వచ్ఛత పారిశుద్ధ్యం పై సభకు వచ్చిన వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారుప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సభను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల అమలు తదితర అంశాలపై మాట్లాడారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సంబంధిత గృహ నిర్మాణం, వ్యవసాయ, రెవెన్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ - పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 2**

తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైందనీ కరీంనగర్ వేదికగా ఇచ్చిన హామీ కి కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియాగాంధీ ఎంతో కృషి చేశారని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం విద్యానగర్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హెూం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించి, తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారనీ వివరించారు. తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానం అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సాధించుకున్న రాష్ట్రంలో సామాజిక వాదం బలహీనమైందని గత పదేళ్లు స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రజలు కలలుగన్న సామాజిక తెలంగాణ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని దీనికి అనుగుణంగా రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల



ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, రూ.500 వరి బోనస్, సన్న బియ్యం వంటి పథకాలతో పాటుగా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాంబోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు బాలా పాసి, కేకే శ్రీను, గొల్ల శ్రీను, తలుగు అనిల్, జానీ భాయ్, ఆకుల సుధాకర్, అచ్చ నాగరాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు రమాదేవి, హైమావతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, పవన్, ప్రణయ్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు

**ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**




**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, బొజ్జాయిగూడెం నందు గల ఎస్ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, నియోజకవర్గానికి 3,500 ల ఇండ్లు మంజూరు చేసి, ఈరోజు వాటి మంజూరీ పత్రాలు ఇవ్వటం జరుగుతుంది అని, అదేవిధంగా మన నియోజకవర్గం ఐటీడీఏ గిరిజన ప్రాంతం అయినందువల్ల అదనంగా 1500 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా,జిల్లా లో 10 కోట్ల, 10 లక్షలతో నాలుగు 33/11 కె వి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగింది. అట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సుమారు 4 కోట్ల 78 లక్షల రూపాయలకు గాను 1704 మందికి చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు నిమ్స్ హాస్పిటల్ నందు ఎల్ ఓ సి ద్వారా సుమారు 80 మందికి 1 కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నియోజకవర్గంలోని గిరిజన,పేద, బడుగు, బలహీన, సామాన్య మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అవసరమైన అన్ని అంశాలలో శిక్షణ ఇవ్వడం కోసం 25 ఎకరాలలో200 కోట్ల రూపాయలతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి ఫలించిన ఎంపీ కృషి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సాలుకూలంగా స్పందించిన రైల్వే జీఎం**

**కాజీపేట రైల్వే ఉద్యోగుల భర్తీకి రైల్వే గ్రీన్ సిగ్నల్**



**తొలి సమయం వరంగల్ జూన్ 2**
బస్టాండు నిర్మాణానికి కావాల్సిన ప్రత్యాన్మయ స్థల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయంకీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను తగ్గకుండా చూడాలన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు. గతంలో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడ ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకూడదన్నారు. ఉద్యోగులకుభర్తీని సైతం నిలిపివేయడంతో ఉద్యోగులపై భారం పడుతుందన్న విషయాన్ని రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ దృష్టికి ఎంపీ తీసుకువెళ్లారు. ఈ మేరకు త్వరలోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైల్వే జిఎం అరుణ్ కుమార్ ఎంపీకి వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాముఖ్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ కలెక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ బలోతేనికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణం కొరకు త్వరితగతిన స్థల కేటాయింపు నిర్ణయం తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎం ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలియజేశారు. రైల్వే విస్తరణ, వారి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సమాన విలువ గల భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన భూమిని విషయంలో రైల్వే అధికారులు ఆమోదం తెలిపితే త్వరితగతిన రైల్వే బస్టాండ్ పనులు వేగంగా జరుగుతాయని తెలియజేశారు. బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన రవాణా సేవలు అందించబడతాయి అన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి - అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**

**తొలి సమయం వరంగల్ జూన్ 2**
వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా మంత్రి చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలుతెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. అంతకుముందు ఖిలా వరంగల్ మధ్యకోటలోని తెలంగాణ అమరవీరుల



స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి లు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి స్వస్తి యోజన సురక్ష యోజన తరుపున

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలి



**తొలి సమయం వరంగల్ జూన్ 2**
ప్రధానమంత్రి స్వస్థ్య యోజన సురక్ష యోజన (పి ఎం ఎస్ ఎస్ వై) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హీటింగ్ వెంటిలేషన్ ఎయిర్ కండిషన్ (హెచ్ వ్యాక్) సిస్టం మరమ్మతులు చేసి తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్లోని కుష్మహల్ లో సోమవారంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఖుష్మహల్ లోని ప్రాంగణంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి ఎంజీఎం, కాకతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్వహణ, వైద్య సేవలు, రిక్రూట్మెంట్ తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో వైద్య సేవలు దేశంలో వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఎక్విప్మెంట్లను ఆసుపత్రులకు సమకూర్చి వైద్య సేవల బలోపేతానికి నిర్దిష్టమైన విధానాలను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం విశ్వాసం పెరిగేలా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన హెచ్ వ్యాక్ సిస్టం పనిచేయకపోవడంపై కారణాలు తెలుసుకొని, అలసత్వాన్ని వీడిఅధికారులు త్వరితగతిన రిపేరు చేయించాలన్నారు. పి ఎం ఎస్ ఎస్ వై, ఎంజీఎం ఆసుపత్రి నిర్వహణలో గల లోపాలపై మంత్రి సమీక్షించి, వాటిని అధిగమించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలుమార్లు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు చేసి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎంజీఎం, పిఎంఎస్సై ఆసుపత్రుల నిర్వహణపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఆస్పత్రుల సమర్థ నిర్వహణకు, బలోపేతానికి కావలసిన అవసరాలపై పది రోజులలోగా సంపూర్ణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంజిఎం పిఎంఎస్ఎస్వై ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు డాక్టర్ కిషోర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా

# పోలీస్ హెడ్ క్వార్టర్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూన్ 2**
హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయమన్నారు. తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నం ను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కవులు కళాకారులు ఉద్యమకారులను గౌరవించుకుంటూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వాన్నిదని మంత్రి సురేఖ తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ..

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి**



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**
బయ్యారం గాంధీ సెంటర్ లోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ప్రగతిఫలాలు ప్రతీ ఇంటికీ చేరి, ప్రతీ కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూప్రజలందరికీబితెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావురి రామచంద్రయ్య, రామాచంద్రాపురం మాజీ సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, బయ్యారం మండలం %బు% సెల్ అధ్యక్షులు భూక్యా రవి నాయక్, %బజ% సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీధర్,, చల్ల గోవర్ధన్, ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు,, తాటి జనార్ధన్, పందిరి విద్యాసాగర్, రామగిరి గిరి బాబు, %=జ% పురం గ్రామ శాఖ అధ్యక్షులు దూది మెట్ల మోహన్ రావ్, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

## ఇల్లందు మండలం వొడ్డుగూడెం గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కార్యక్రమం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**
ఇందిరమ్మ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర నిరుపేద లబ్ధిదారులకు ఇల్లు మంజూరు . తెలంగాణ రాష్ట్ర గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సూచనల మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు . శ్రీ కోరం కనకయ్య గారి ఆధ్వర్యంలో ఇల్లందు మండలం వడ్డుగూడెం గ్రామపంచాయతీ లబ్ధిదారులకు ఇల్లు మంజూరు కార్యక్రమం లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య వీరన్న మరియు భానోత్ శ్రీను మాలోదన్ సింగ్ మాజీ సర్పంచ్ భాగ్యమ్మ, సరోజ పాల్గొన్నారు

## తెలంగాణ భవన్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర




**తొలి సమయం వరంగల్ జూన్ 2**
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు, మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం జరిగిన వేడుకలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని "హర్ ఘర్ జల్" పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుబంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావడంతో అధికార పక్షం హడలెత్తిపోయిందని, అమెరికాలోని డల్లాస్ పార్టీ వేడుకలు జరుగుతుండడం ఆనందదాయకమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ హయాంలో మన హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు. బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ రాజ్యసభకు రెండు సార్లు పంపడం గర్వకారణంగా ఉందని, ఇది బీఆర్ఎస్, కేసీఆర్ తో మాత్రమే సాధ్యమయిందన్నారు . ఇందుకుగాను బీసీలందరం కేసీఆర్ కు కొండంత అండగా ఉందామని ఎంపీ వద్దిరాజు అన్నారు. మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి తిరిగి తీసుకొద్దామని పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**తొలి సమయం వరంగల్ జూన్ 2**

వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పంపిణీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంజూరి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరుగుటకు ఇందిరమ్మ యాప్ ను ఏర్పాటు చేశామని, యాప్ ద్వారా ఫోటోలను అప్లోడ్ చేసినట్లయితేనే ఇందిరమ్మ లబ్ధిదారుల పురోగతిని బట్టి డబ్బులు వారి ఖాతాలో జమచేస్తాన్నారు.లబ్ధిదారులు నిర్మాణం చేపట్టడంలో సందేహాలు ఉన్నట్లయితే హౌసింగ్ పీడీ లేదా జెడ్పి సీఈఓ లను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాలో మొదటి విడతలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివిధ దశలో ఉన్నాయని, త్వరలో గృహ ప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు.ఈ రోజు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే మొదటి దశలో మంజూరైన వెంకట్రావుపల్లి లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ప్రణాళిక పై కొంత అవగాహన కలుగుతుందని అన్నారు. సోమవారం పట్టాలు పొందిన లబ్ధిదారులు అందరూ సొంతింటి కల నెరవేర్చుకొనడంలో సిద్ధంగా ఉండాలన్నారు.ఇల్లు కట్టుకోవాలనే కల ప్రతి ఒక్కరికీ ఉంటుందని అది కలగానే మిగిలిపోకుండా ఇందిరమ్మ పథకం ద్వారా అది సాధ్యం అవుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి సోమవారం గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ తీసుకోవడం జరుగుతుందని, ఈ పథకాన్ని అటు రాజకీయ నాయకులు ఇటు అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేసే వారం వారం పురోగతిని ప్రభుత్వానికి తెలియజేస్తూ లబ్ధిదారులకు వెలువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అవుటకు కృషి చేస్తున్నామన్నారు.ఈ వేదికపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రానున్న వాన కాలానికి రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డిసివో నీరజ, హౌసింగ్ పీడీ గణపతి, ఎమ్మార్వో విజయ సాగర్, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**తొలి సమయం వరంగల్ జూన్ 2**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా మరియు బి ఆర్ ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించిన లివరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు మరియు ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ:తెలంగాణ రాష్ట్రం ఒక కల. ఆ కల కోసం ఎందరో యువతీయువకులు, విద్యార్థులు, రైతులు, మహిళలు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాలతోనే ఈ రోజు మన ముందుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఆ త్యాగాలకు నివాళి అర్పించే పర్వదినం.తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన శ్రీ కేసీఆర్ త్యాగాలు చిరస్మరణీయాలు అని నరేందర్ గారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నా తెలంగాణ కోసం పదవికి రాజీనామా చేయడం, నిరాహార దీక్ష చేపట్టడం, రాజకీయంగా ప్రతిఘటనలను ఎదుర్కొంటూ ప్రజల శబ్దంగా మారడం ం ఇవన్నీ ఉద్యమానికి ఊపునిచ్చాయి."2001లో టీఆర్ఎస్ స్థాపనతో మొదలైన పోరాటం, 2014 జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావంతో విజయవంతమైంది. కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి, పదేళ్లపాటు తెలంగాణను అభివృద్ధి మార్గంలో నడిపించారు. నీటి ప్రాజెక్టులు, రైతు బంధు, విద్యుత్, సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని నన్నపునేని నరేందర్ గుర్తుచేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాలి. వర్గాల మధ్య భేదాలు కాదే, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి. మనం కలసి పనిచేస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది" అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు దిడ్డి కుమార్ స్వామి మరియు మారుపల్లి రవీందర్ గారు మాజీ కార్పొరేటర్లు భయ్యా స్వామి, కుందారపు రాజేందర్ కొంత0 మోహన్ గారు మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ బాబు మాజీ ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్ గారు మరియు డివిజన్ అధ్యక్షులు మరియు ఇన్చార్జీలు మహిళా నాయకురాలు యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇల్లందు పోలీస్ స్టేషన్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం.



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**

ఇల్లందు పోలీస్ స్టేషన్లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకానికి సీఐ బత్తుల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి అందులో పనిచేస్తున్న ఎస్సైలు సూర్యం, హసీనా, రవి, ఏఎస్ఐల తో పాటు హెడ్ కానిస్టేబుల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### అటవీ శాఖ అధికారి వజహాత్

### ప్లాంటేషన్ ధ్వంసం కేసులో ఎనిమిది మంది అరెస్ట్




**తొలిసమయం జూన్ 2 కొత్తగూడ**

పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తప్పవని కొత్తగూడ అటవీ శాఖ అధికారి వజహాత్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ రేంజ్ పరిధిలోని బొత్తావనిగూడెం బీట్ ప్రాంతంలో అటవీ శాఖ నిర్వహించిన ప్లాంటేషన్‌ను ధ్వంసం చేసిన ఘటనలో ఎనిమిది మందిని అరెస్టు చేశారు. నిందితులను మహబూబాబాద్ జిల్లా కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి విచారణ అనంతరం బాధితులకు 15 రోజుల రిమాండ్ విధించారు.అనంతరం నిందితులను జిల్లా సబ్ జైలుకు తరలించారు.ఈ కార్యక్రమం లో అటవీ సెక్షన్ అధికారులు రాజేష్, పద్మారావు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి

**అర్హులకు అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లు**

**పరకాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు**

**తొలి సమయం వరంగల్ జూన్ 2**

హనుమకొండ నిరుపేదలకు సొంత నివాసాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అవతరణ వేడుకలు నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో 360 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల 21 వేల కోట్లను రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశం విస్తుపోతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పేదల కుటుంబాల్లో సంతోషం నెలకొందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత రేషన్ కార్డులను ఇస్తున్నామని. వృద్ధాప్య పింఛన్లు కూడా త్వరలో ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 3500 నియోజకవర్గానికి వస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులందరికీ అంచెలంచలుగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. ఐదేళ్లలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్జిదారులు ప్రభుత్వ నిబంధనలు మేరకు ఇండ్లు నిర్మించుకోవాల న్నారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు అప్పులు చేసుకోవద్దని, అప్పులతో ఇబ్బందులు పడొద్దన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు 1800 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు 15 రోజుల్లో ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మండల సమైక్యాల ద్వారా లక్ష రూపాయల అప్పు గా తీసుకువచ్చునని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుంటే అంత లాభం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగినా తనకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశానికి దిక్సూచి లాగా తెలంగాణ రాష్ట్రం నిలిచే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. 75 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను ముఖ్యమంత్రి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గంలోనే పరకాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంచి పథకాలు రానున్నాయని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు స్టాల్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం బాగుందన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 మొదటి విడతలో మంజూరు అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాల్ని త్వరగా ప్రారంభించి నిర్మాణం పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం, ఎంత విస్తీర్ణంలో నిర్మించాలనే వివరాలు పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్నాయని, అధికారుల సాయం తీసుకుని త్వరలో ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లయితే దశలవారీగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తామన్నారు. ప్రభుత్వం తరఫునుండి ఉచితంగా ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్పోర్ట్ చార్జీలను లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి నడికొండ మండలం పైలెట్ మండలం గా ఎంపికైందని, ఆ మండలంలో దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి విచారణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మంగళవారం నుండి గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేయాలన్నారు. మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు దామెరలో ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా డెయిరీ ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 1841మహిళా సంఘాల సభ్యులకు రూ. 5.16కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును, 1511 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధించిన రూ. 153 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే,ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు మంజూరు పత్రాలను అందుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.



## విశ్రాంత పోలీస్ అధికారులు వ్యక్తిగత
# ఆరోగ్యం శ్రద్ధ దృష్టి పెట్టాలి
## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**తొలి సమయం వరంగల్ జూన్ 2**

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో డిసిపి జనార్ధన్, ఎస్.ఐలు ఆలీ మహమ్మద్, అఫ్జల్‌పాషా, రాజీరెడ్డి, పురుషోత్తం, మహేందర్ రావు, క్రిస్టా చారి, యాకూబ్ అలీ, ఏఎస్ఐ భీంరాజు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, గుప్తా, కానిస్టేబుల్ కొండయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము.

## శ్రీవారిని దర్శించుకున్న అనపర్తి ఎమ్మెల్యే "నల్లమిల్లి"కుటుంబం

**తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**

ప్రముఖ పుణ్యక్షేత్రం కలియుగ ఆరాధ్య దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు.స్వామి వారి ఆశీస్సులు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఎమ్మెల్యే దంపతులతో నల్లమిల్లి సత్యవతి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులు, డాక్టర్ నల్లమిల్లి సనాతని, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గురు ప్రకాశ్ రెడ్డి సుమల దంపతులు, ఆవుల మనీష్ రెడ్డి,కొయ్యలమూడి శ్రీనివాస్ ప్రసాదిని దంపతులు ఉన్నారు.

## మెదక్ జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు. మెదక్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు.మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారుడు గౌ. శ్రీ.కే. కేశవరావు గారు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి గార్లు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, సుప్రభాత రావు, మాజీ మెదక్ మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బ్లాక్,మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనారు..

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ భవన్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిగారు

## నరికేస్తాం.. రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్

TG: గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌్కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. సోమవారం ఉదయం నుంచి తనను చంపేస్తాం.. నరికేస్తాం.. అంటూ పదుల సంఖ్యలో అపరిచితుల నుంచి కాల్స్ వచ్చినట్లు రాజాసింగ్ వెల్లడించారు. కాగా గతంలోనూ రాజాసింగ్కు పలుమార్లు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే.

## కవితకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన హరీశ్ రావు

బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.బీబీజేపీ తో బీఆర్ఎస్ పొత్తుపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు ప్రసక్తి లేదని హరీశ్ రావు క్లారిటీ ఇచ్చారు. బీజేపీతో పొత్తు, విలీనం వార్తలపై ఆయన స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని హరీశ్ రావు అన్నారు.

**బీజేపీ తో బీఆర్ఎస్ పొత్తుపై ...**

దీంతో కల్వకుంట్ల కవిత ఆరోపణలకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవడం జరగదని, నీటిని ఏపీ తరలించుకు పోతుంటే బీజేపీ ఏం చేస్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు. అందరూ అనుకుంటున్నట్లుగా బీజేపీతో బీఆర్ఎస్ విలీనం అంటూ వస్తున్న వార్తలను హరీశ్ రావు కొట్టిపారేశారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్ క్యాంప్
# కార్యాలయంలో తెలంగాణకు శాపం నాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం
### ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు

**తొలి సమయం వరంగల్ జూన్ 2**

తెలంగాణకు పునర్ అంకితం అవుదాం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు మొదట జాతిపిత మహాత్మా గాంధీ ఫోటో కు పూల మాల వేశారు, అనంతరం జాతీయ జెండాను ముఖ్య అతిథి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆవిష్కరించారు జాతీయ గీతాలపన చేశారు.పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి ఫోటోకు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఫోటోకు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకు, పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు. అనంతరం ముఖ్యఅతిథి కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ60 ఏళ్ల తెలంగాణ కలను సహకారం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ నాలుగున్నర కోట్ల ప్రజలు పోరాటం, అమరవీరుల బలిదానాలు, టీఆర్ఎస్ పార్టీ పోరాటం తెలంగాణ స్వరాష్ట్రాన్ని సహకారం చేసింది. నాడు నేడు కాంగ్రెస్ తెలంగాణకు చేసిందేమీ లేదు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.ఈ 18 నెల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైందిప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ



శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణకు పునర్ అంకితం అవుదాం తెలంగాణ ను కొట్లాడి సాధించుకున్నాం సాధించిన తెలంగాణను 15లలో అన్ని రంగాల్లో దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన నేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు అంగరంగ వైభంగా గులాబీ శ్రేణులు రాష్ట్ర అవతరణ వేడుకలు కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించుకోవడం జరుగుతుంది తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ నాటి ఉద్యమ స్మృతులను ఉద్యమకారులందరూ నేడు మరొకసారి నెమర వేసుకుంటున్నారు నాడు ఎట్లుండే తెలంగాణ పదేళ్ల కేసీఆర్ పాలన తరువాత అద్భుతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది నాడు 14 ఏళ్ల క్రితం కేసీఆర్ ఒక్కడి గా మొదలై కోట్లాది మంది ప్రజలను పోగుచేసి తెలంగాణ స్వరాష్ట్ర కలను సహకారం చేశారు.కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో తెలంగాణలో విద్యా వైద్య విప్లవాన్ని తీసుకొచ్చారు.దండుగన్న సాగును పండుగ చేశారు రానున్న రోజుల్లో పార్టీ నిమ్మలో మరింత బలోపేతం చేసుకుందాం మళ్లీ కేసీఆర్ని ముఖ్యమంత్రిని చేసుకుందాం కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ ఆగమవుతుందికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను 18 నెలల కాలంలో అమలు చేసిన పాపాన పోలేదుఆత్మహత్యల తెలంగాణ, ఆకలికేకల తెలంగాణ మళ్ళీ వస్తోంది.దశాబ్దాల తెలంగాణ ప్రజల కల కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మ వల్లనే సాధ్యపడింది

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో పాల్గొన్న
# మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 02.**

తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా , తెలంగాణ ప్రజల మనోభావాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని నాటి కాంగ్రెస్ పార్టీకేంద్ర ప్రభుత్వం, తల్లి సోనియమ్మ దయవలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, మాజీ జెడ్పిటిసి డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. జూన్ 2వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ, కామేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఐకెపి వెలుగు, ఏవో తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో జరిగిన ఆంధ్ర తెలంగాణ పెద్దల ఒప్పందమును ఆంధ్ర నాయకులు ఉల్లంఘించడం వలన తెలంగాణకు సాగునీటి వనరులలో, ఉద్యోగ అవకాశాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తీరని అన్యాయం జరగటం వలన 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం జరిగిందని, నాటి నుండి 1200 మందికి పైగా విద్యార్థులు అమరవీరులయ్యారని, రాజకీయ కుట్రల వలన ఆ ఉద్యమం ఆగిపోయిందని, తరువాత 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని, శ్రీకాంతాచారి లాంటి నిరుద్యోగులు తెలంగాణ కోసం 300 మందికి పైగా బలిదానం చేశారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు, అధికారులు ఒకే తాటిపై నిలిచి మా తెలంగాణ మాకు కావాలని పెన్ డౌన్ కార్యక్రమం, సకలజనుల సమ్మె తదితర కార్యక్రమాల వల్ల ప్రభుత్వాన్ని నిలదీయడంతో, సమస్యను అర్థం చేసుకున్న సోనియమ్మ చలవతో 2014 ఫిబ్రవరి 18 వ తారీఖున ప్రత్యేక తెలంగాణ బిల్లును లోక్ సభలో, తర్వాత రాజ్యసభలో ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పతనమవుతుందని తెలిసినా తెలంగాణ కోసం త్యాగం చేసిన తల్లి



సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. జూన్ 2,2014 న ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం 3లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్నది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వలన, చేసిన అరాచకాలు దోపిడీల వలన 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో వెనకబడిపోయింది. ఉపయోగంలో లేకుండా కొన్ని ప్రాజెక్టులను, పథకాలను పెట్టి అధికారులు నాయకులు దోచుకున్నారని, నిరుద్యోగం పేదరికం మాత్రం అంతే ఉన్నదని, వలసలను అరికట్ట లేకపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు ఇంకా రోజురోజుకి కష్టతరం అయ్యాయని విమర్శించారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి సంక్షేమానికి రైతాంగ అభివృద్ధికి, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి విద్య వైద్యం కొరకు ఎంత ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరియు మేనిఫెస్టోలో ప్రకటించకుండానే రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగులకు రుణాల మంజూరు, రేషన్ షాపులలో సన్న బియ్యం ఇంకా బీసీల కు కులగణన జరిపించి 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లు లాంటి బృహత్తర కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ కామేపల్లి ఎమ్మార్వో ఎండిఓ ఏవో, వెలుగు సీసీలు, కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ సిబ్బంది, ధరావత్ లాలూ నాయక్, అంబడిపూడి సత్యనారాయణ,మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, వంశీ, మాన్ సింగ్ పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అమరుల త్యాగాలను స్మరించుకుందాం**

**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్**

**ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం**

**తొలిసమయం నర్సంపేట జూన్ 02**

అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించిజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి .ఈసందర్భంగా చింతల నరెందర్ మాట్లాడుతూ...తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం



ఏర్పాటైందని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారనికోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు.అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి ,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# తెలంగాణ ఇజ్జత్ తీస్తున్నారు

## నాయకుల లక్షలకోట్ల వెనుక “అమరుల రక్తపు కూడు”

**తెలంగాణ మాకు మహా మంత్రం ప్రముఖ రచయిత్రి మహా శ్వేతా దేవి**

**తెలంగాణ అస్మిత వ్యక్తిత్వానికి తగిన నాయకత్వాన్ని ఎంచుకోలేదు... టంకశాల అశోక్**

**కెసిఆర్ కు బైపోలార్ మూడ్ డిజార్డర్ పదేళ్ల ఆయన పాలన అంతా హిట్లర్ పాలనగానే కొనసాగింది.**

**ప్రభువు ముందు నిశ్శబ్దనటనతో కూడిన హుజూర్ అన్నారు,ఎమ్మెల్యే లు మంత్రులు ఇండియా చరిత్ర లో లేనంత అడ్డగోలు లూటీ చేసి వేలకోట్లు పొగసుకున్నారు...**



వి, అయోధ్య రామయ్య
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!

**“కెసిఆర్ 10 ఏళ్ల పాలన. కాలేశ్వరం ప్రాజెక్టు పేరున దోపిడీ, రైతుబంధు మాటున జరిగిన ఆర్థిక అరాచకం. పదేళ్ల పాలన మొత్తం కుటుంబం చుట్టూనే తిప్పుతూ.. ఉద్యమకారుల, అమరుల ఆకాంక్షలకు విరుద్ధంగా జరిగిన పాలన, విపరీతమైన సంపద పోగు చేసుకోవడం వలన ఎవడు చేసుకున్న పాపం వాడే అనుభవిస్తాడు అన్నట్లు, కెసిఆర్ కు బైపోలార్ మూడ్ డిజార్డర్ కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పాలన గాడి తప్పింది, ఆ కుటుంబం లో జరిగే అల్లర్ల వెనుక ఆస్తుల తగాదా, ఆధిపత్యం, అధికారం కోసమే అని జర్నలిస్టుల అభిప్రాయం గా తెలుస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ విఠల్ అభిప్రయాలను అనుసరించి,**

**ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న కల్వకుంట్ల కుటుంబము, తెలంగాణ ఉద్యమము,త్యాగాలు గతము,వర్తమానము వాస్తవాలు,తెలుసుకునే ప్రయత్నంగా కధనం..**

పున్నానికి పుచ్చుడము అమావాస్యకు రెచ్చుడం,పంటే లేవడు, లేస్తే దొరకడు,15రోజులు తనకు ఎవరూ ఎదురులేరు, చెప్పిందే వేదం అంటూ ఆర్డర్ హుఖమ్ చెయ్యడం, మరొక 15రోజులు డిప్రెషన్ మూడ్, ఫ్రస్ట్రేషన్, ఇదంతా బైపోలార్ డిజార్డర్ మూడ్ వ్యాధిగ్రాస్తుల లక్షణం, ప్రస్తుతం 10ఏళ్ల అస్తవ్యస్థ పరిపాలన కు కారణం అయిన అభినవ హిట్లర్ కెసిఆర్ కు బైపోలార్ డిజార్డర్ మూడ్ అనే మానసిక వ్యాధిని ఎదుర్కొంటు న్నట్లు ప్రముఖ సైకియా ట్రిస్టు వెల్లడించారు అని విశ్వసనీయ సమాచారంగా విశ్లేషకుల విశ్లేషణలు కొనసాగుతున్నాయి..

ఈ మూడ్ ఉన్నవాళ్లకు తా ము తప్పు చేస్తున్నాము అని తెలువదు వీళ్ళ ముందు భజన చేసిన వాళ్ళు, ఇతన్ని పొగిడిన వాళ్ళు, వంది మాగదులు, ఎమ్మెల్యే మంత్రులు, అధికారులు వేల కోట్లు అక్రమ ఆస్తులు పోగేసు కున్నారు, అయినా కెసిఆర్ కు సోయి రాదు, తెలంగాణ లో నీళ్లునిధులు నియామకాల టాగ్ లైన్ మాటున నిరాఘాటంగా దోపిడీకి కారణం వ్యాధి లక్షణమే, హుజూరబాద్ లో ఈటెల్ రాజేందర్ ఓటమి కోసం దళిత బందు పన్నాగం ఓటుకు 10వేలరూపాయల వ్యవహారం మొత్తం మూడ్ డిసార్డర్ కారణం గానే తెలుసుకోవాల్సి ఉంటుంది” తెలంగాణ ఉద్యమము ప్రారంభ దశలో జర్నలిస్ట్ విఠల్ ఢిల్లీకి వెళ్లారు. అక్కడ ప్రముఖ రచయిత్రి మహాశ్వేతదేవి ని కలిశారు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎన్నుకున్న కేసీఆర్ పై భిన్న అభిప్రాయాలను ఆమె తెలియజేశారు.. ఆమె మాట్లాడిన తీరు ఇలా ఉన్నది



తెలంగాణ మాకు మహా మంత్రం, జార్జి ఫెర్నాన్ డేస్ లాంటివారు ఆ ఉద్యమ ప్రేరణ పొందారు, తృణప్రాయం లో 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమగట్టం లో 360 మంది తుపాకీ తూటాలకు పిట్టల్లా రాలిపోయారు, అంతటి త్యాగాలు చరిత్ర కలిగిన ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడం కెసిఆర్ లాంటి నాయకుని ఎన్నుకున్నారా! అని ఆశ్చర్యాన్ని విద్దూరాన్ని వ్యక్తం చేసింది, టంకశాల అశోక్ లాంటి విశ్లేషకులు కెసిఆర్ తయారు చేసిన నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ అస్మిత వ్యక్తిత్వానికి తగ్గనాయకులను ఎన్నుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు అని ఆవేదనతో కూడుకున్న విశ్లేషణ చేశారు

బైపోలార్ డిజార్డర్ తో తెలంగాణ ఉద్యమంలో దూరి, ఆస్తులు పోగేసుకొని ఎక్కోడో అమెరికా లో ఉద్యోగాలు చేసుకునే తమ పిల్లలను తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనికి జోప్పించారు,తాను దోచుకున్నాడు, దోచుకుకునేటి వాళ్లతో గుంపుకట్టి వాళ్ళతో గుంపు కట్టారు,మంచి తరుణం మించిన దొరుకదు అన్నట్లు నిరవదిక దోపిడీ చేసారు. తెలంగాణ అమరవీరుల రక్తపు కూడుతో లక్షల కోట్లు కూడేసుకున్న పాపమే కెసిఆర్ కుటుంబానికి చుట్టుకున్నది, వాళ్ళ నిదురపోరు, తెలంగాణ యువతరాన్ని నిదురపోనివ్వరు,కెసిఆర్ తన చరిత్ర ను తానే మసక బారించు కున్నారు, దోచుకున్న డబ్బుతో పైడ్ ఉద్యమాలు, రాజకీయాలకు తెర తీశారు ఆయన పిల్లల అంటించారు,ఫులే, అంబేద్కర్, సామాజిక న్యాయం, అంశాలకు పదును పెడుతున్నారు, ఆ అంశాలు ఆ కుటుంబానికి వాళ్ళ ఇంట్లో వొంట్లో లేని వ్యవహారాలు గానే తేలిపోవడం కాయం, హుజూరాబాద్, ఎన్నికలో అవినీతి డబ్బుల వరద పారించి ఓటమి పాలు అయ్యారు, ప్రయత్నం లోపం లేకుండా.. ప్రస్తుతం కొడుకు అమెరికాకు వెళ్ళాడు, బిడ్డజాగృతి అనే తమాషాలు చేస్తుంది, ఆమెకు బి ఆర్ ఎస్ ఒక కన్ను అయితే జాగృతి ఇంకొకన్ను అంటోంది, ఏదో పెద్ద డ్రామా! తెలంగాణ ఇజ్జత్ తీస్తున్నారు



### డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అమరుల త్యాగాలను స్మరించుకుందాం**

**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్**

**ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం**

అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.



ఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ... తెలంగాణా అమర వీరుల త్యాగ పలితం గా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైం దని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది



అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానో పా ధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సికేర్‌టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.